# ప్రపంచ తెలుగు బాలల సాంస్కృతిక ఉత్సవాలు

12, 13 మరియు 14, నవంబర్, 2022

In association with

सर्व शिक्षा अभियान

सब पढ़ें सब बढ़ें

VVIT బాలోత్సవ్

ప్రపంచ తెలుగు బాలల పండుగ 2022







వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి

నంబూరు (గ్రామం), పెదకాకాని (మండలం) గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522 508, ఫోన్ నెం. 73862 25336.

VASIREDDY VENKATADRI INSTITUTE OF TECHNOLOGY

# VVIT బాలోత్సవ్ 2022

**20 అంశాలు 59 విభాగాలు**

పోటీలు నిర్దేశించిన వేదికలపై నిర్వహించబడును. ప్రతి విభాగంలోను ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు మరియు 2 ప్రత్యేక బహుమతులు ఇవ్వబడును. వి.వి.ఐ.టి, బాలోత్సవ్-2022లో పాల్గొన్న ప్రతి పాఠశాలకు ప్రత్యేక ప్రశంసాపత్రం ఇవ్వబడును.

## పోటీలు నిర్వహించు సాంస్కృతికాంశాలు

| | |
|---|---|
| 1. చిత్రలేఖనం (స్పాట్ డ్రాయింగ్) | 8. వేషధారణ (సంప్రదాయ/విచిత్ర) |
| 2. వక్తృత్వం (ఇంగ్లీషు-తెలుగు) | 9. రచన (కవిత, కథ, లేఖ) |
| 3. తెలుగు పద్యం | 10. విశ్లేషణ (కథావిశ్లేషణ) |
| 4. సంస్కృత శ్లోకం | 11. మట్టితో బొమ్మలు చేద్దాం |
| 5. శాస్త్రీయ సంగీతం | 12. వాద్య సంగీతం (ఇన్‌స్ట్రుమెంటల్ మ్యూజిక్) |
| 6. శాస్త్రీయ నృత్యం (సోలో) | 13. జానపద నృత్యం (సోలో) |
| 7. తెలుగులోనే మాట్లాడుదాం | 14. కథ చెబుతా, వింటారా ? |

సాదరంగా ఆహ్వానించువారు: **వాసిరెడ్డి విద్యాసాగర్,** ఛైర్మన్, వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, నంబూరు, గుంటూరు.

ఎంట్రీలను పంపవలసిన చిరునామా: **కన్వీనర్, బాలోత్సవ్-2022,**
వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, (VVIT), నంబూరు గ్రామం, పెదకాకాని మండలం, గుంటూరు జిల్లా-522 508.

వివరాలకు : ✆ : 73862 25336, www.balotsav.in email : vvitbalotsav@gmail.com

## VVIT బాలోత్సవ్ గౌరవ పర్యవేక్షకులు



**శ్రీ వాసిరెడ్డి విద్యాసాగర్**
చైర్మన్, వి.వి.ఐ.టి, నంబూరు,
గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.



**శ్రీ బి. రాజశేఖర్**, ఐ.ఎ.యస్,
స్పెషల్ చీఫ్ సెక్రటరి టు గవర్నమెంట్
స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంటు, ఆంధ్రప్రదేశ్.



**శ్రీ కొండూరు అజయ్ రెడ్డి**
చైర్మన్, ఎ.పి.యస్.యస్.డి.సి.
ఆంధ్రప్రదేశ్.



**శ్రీ వెంకట్ యస్. మేడపాటి**
అధ్యక్షులు, ఎ.పి.ఎన్.ఆర్.టి.
ఆంధ్రప్రదేశ్.

# తొలిపలుకు

మా నవజాతి భవిష్యత్తు బాలలు. మంచో చెడో గతం గడిచిపోయింది. వర్తమానం ఇలా ఉంది. మనిషి నిరంతర ఆలోచన భవిష్యత్తు గురించే. భవిష్యత్తుని గురించి ప్రణాళికలు వేస్తూ దాన్ని అందిపుచ్చుకునే బాలల గురించి విస్మరించలేం.

పిల్లల అభ్యున్నతి మూడు అంశాల పైన ఆధార పడుతుంది. జ్ఞాపకశక్తి, సృజనాత్మకత, పరిసరాలు. ఈ మూడింటి నుంచి సమపాళ్ళలో పొందలేని పిల్లలు ఆ మేరకు అసమగ్రంగా మిగిలిపోతారు. దురదృష్టవశాత్తూ విద్యావిధానంలో ఏర్పడిన మూసతత్వం వల్ల, ఎక్కువ మార్కులు సాధించడమే పిల్లవాడి ప్రతిభకు గీటురాయి కావడం వల్ల, మనం జ్ఞాపకశక్తికి ఇస్తున్న ప్రాధాన్యం మిగిలిన అంశాలకు ఇవ్వడం లేదు. దీనివల్ల పిల్లలలో సృజనాత్మకత తగ్గిపోతోంది. సమాజం నుంచి, పరిసరాల నుంచి నేర్చుకోగలిగింది కూడా వెనకబడిపోతోంది. వేగంగా నగరీకరణ చెందడం, ప్రకృతితో సంబంధం తెగిపోవడం, సమష్టి తత్వానికి దూరం కావడం ఇవన్నీ ముందుతరాలకు నష్టం కలిగించే అంశాలు.

జీవనశైలులు మారుతున్న నేపథ్యంలో పిల్లలు మూడవ ఏడు ప్రవేశిస్తూనే బడి ప్రవేశం కూడా చేస్తున్నారు. అక్కడినుండి గ్రాడ్యుయేషన్ అయ్యేంత వరకూ అంటే దాదాపు 17, 18 సంవత్సరాలు విద్యాలయాల్లోనే గడిపేస్తున్నారు. విద్యాబోధనతో పాటు వారిలోని సృజనాత్మక శక్తులను గుర్తించి పెంపొందించడం, వారి సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేయడం నేటి విద్యాసంస్థల బాధ్యత. ఆధునిక ఎలక్ట్రానిక్ పరికరాలు విద్యార్థులకు అందుబాటులో రావడం వల్ల పిల్లల ఆలోచనపై ఏయే అంశాలు ఎలాంటి ప్రభావాలు ఎంత మేరకు చూపుతున్నాయో అంచనా వేయడం కష్టంగా మారింది. ఒక్కొక్క విద్యార్థిని ఒక ప్రత్యేకమైన అంశంగా పరిగణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. సమాజంలో రూపు దిద్దుకుంటున్న వ్యక్తితత్వం పిల్లల్లో కూడా ప్రతిఫలిస్తోంది.

ఆరోగ్యకరమైన సమష్టి తత్వాన్ని పెంపొందించడానికి సామాజికులు ఒక చోట చేరడం అవసరమని మన ప్రాచీనులు ఏనాడో గుర్తించారు. దైనందిన జీవన కార్యకలాపాలకు విశ్రాంతినిచ్చి ఉత్సాహపూరిత వాతావరణంలో పదిమందీ కలిసి తమ అనుభవాల్నీ, అనుభూతుల్నీ పంచుకోవడాన్ని ఉత్సవం అన్నారు. ఉత్సవాల నిర్వహణ వల్ల సామాజిక దృక్పథం మెరుగుపడడాన్ని గమనించారు.

వివిధ ప్రాంతాల నుంచి, విభిన్న నేపథ్యాల నుంచి, బహుళ సంస్కృతుల నుంచీ ఎదుగుతున్న పిల్లలందరూ ఒక్కచోట చేరి ఒక ఉత్సవం జరిపినపుడు ఆదాన ప్రదానాల వలన విద్యార్థుల్లో సృజనాత్మకత పెరిగేందుకు అవకాశం ఉంటుందని, పోటీతత్వం వలన చొరవ, చురుకుదనం పెరుగుతాయని ఆశిస్తున్నాం.

అయితే ఇలాంటి ప్రయత్నం తెలుగు రాష్ట్రాల్లో ఇంతకు ముందు కొత్తగూడెంలో బాలోత్సవ్ పేరుతో జరిగింది. వారు పాతికేళ్ళుగా చేస్తున్న ఉత్సవాన్ని 2016లో రజతోత్సవం జరిపి విరామ మిచ్చారు. ఇలాంటి ఉత్సవాలు ఆగకూడదు. అందుకే వివిఐటి ఆ బాధ్యతని 2017వ సంవత్సరంలో అందిపుచ్చుకుని వివిఐటి బాలోత్సవ్-2017, వివిఐటి బాలోత్సవ్-2018, వివిఐటి బాలోత్సవ్-2019ను అత్యంత వైభవంగా నిర్వహించుకున్నాము. దేశం నలుమూలలనుంచి సుమారుగా 700 పాఠశాలలకు చెందిన విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొని వివిఐటి బాలోత్సవ్‌ను విజయవంతం చేశారు.

అదే విధంగా ఈ సంవత్సరం వివిఐటిబాలోత్సవ్ 2022లో 20 అంశాలు 59 విభాగాలలో పోటీలను నిర్వహించదలిచాము.

ప్రాచీన కాలం నుండి భారతదేశం వసుధైవ కుటుంబ భావనని ప్రోత్సహించింది. ప్రపంచం అంతా ఒకే కుటుంబం అయినప్పటికీ భిన్నమైన ఆచార సంప్రదాయాలు, భాషలు, సంస్కృతులు ఈ వసుధైవ కుటుంబ భావనను పలు వర్ణాలుగా ప్రతిబింబిస్తున్నాయి. భిన్నత్వంలో ఏకత్వం అనేది వసుధైవ కుటుంబానికి మూలసూత్రం. ఆ విధంగా ప్రతి జాతి తమదైన సంస్కృతి, సంప్రదాయాలను, భాషను ఉచ్ఛస్థితికి తీసుకుపోవాల్సిన అవసరం ఉంది. తెలుగు ప్రజల విశిష్టత, ప్రాధాన్యత గణనీయమైనది. కనుక తమదైన భాషాసంప్రదాయాలను కాపాడుకుంటూ ముందు తరాలకు అందించాల్సిన అవసరం ఉంది.

ఇదొక మహా సంకల్పం. దేశంలోని పలు రాష్ట్రాల్లోనే కాక ప్రపంచంలో అనేక దేశాల్లో విస్తరించి ఉన్న తెలుగు కుటుంబాల బాలలందరి నుంచి ఈ ఉత్సవానికి ప్రాతినిధ్యం వచ్చి, ఈ ఉత్సవం ఏటికేడాది విస్తరించి తెలుగు బాలల్లో వసుధైవ కుటుంబ భావనను పెంపొందేందుకు దోహదపడాలని మా ఆశయం. మా ఆశయాలను, భావాలను అర్థం చేసుకొని పాఠశాలల యాజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రభుత్వాధికారులు, ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా వారు, మరెందరో మహానుభావులు అందరు మాకు సహకరించి బాలోత్సవ్-2017, బాలోత్సవ్-2018, బాలోత్సవ్-2019 ని విజయవంతం చేసారు.

దేశం నలుమూలల నుండి వేలాది మంది బాలబాలికలు ఆ మూడు రోజులు వివిఐటి ఉద్యానవనంలో అతిథి సీతాకోకచిలుకల్లా విహరించి ప్రాంగణాన్ని శోభాయమానం చేశారు. అందరికి మా కృతజ్ఞతలు. పోటీలో బహుమతులకన్నా పాల్గొనటమే మిన్న అనుకుంటూ తరగని ఉత్సాహంతో వచ్చిన పిల్లలందరికి అభినందనలు.

ప్రపంచాన్ని చుట్టుముట్టిన కరోనా విపత్కరం వలన ఆనందోల్లాసాల బాలోత్సవ్‌ని 2020, 2021 సంవత్సరాలలో జరుపుకోలేకపోయాము. మళ్లీ ఈ సంవత్సరం నుండి

VVIT బాలోత్సవ్ 2022 లో రెట్టించిన ఉత్సాహంతో అదే ఆనందోత్సాహాలతో పాల్గొని మేము నిర్వహించే మీ పండుగను విజయవంతం చేయాలని మిమ్మల్నందరిని వివిఐటికి సాదరంగా ఆహ్వానిస్తున్నాం.

వాసిరెడ్డి విద్యాసాగర్











## VVIT బాలోత్సవ్ 2022 ప్రారంభం 12-11-2022 (శనివారం)

| పోటి | సమయం | విభాగం | పోటీకాలం | పాటించవలసిన నియమాలు |
|---|---|---|---|---|
| చిత్రలేఖనం | ఉ.10.30 | సబ్ జూని॥ | 1 గంట | ప్రతి పాఠశాల తరుపున ఒక్కొక్క విభాగం నుండి ఐదుగురు (5) విద్యార్థులకు ప్రవేశం. డ్రాయింగ్ షీటు ఇవ్వబడును. అట్ట, రంగులు, బ్రష్, పెన్సిల్ తెచ్చుకోవలెను. |
| | మ.12.30 | జూని॥ | | |
| | మ.02.30 | సీని॥ | | |
| తెలుగు పద్యం | ఉ.10.30 | జూని॥ | 5 ని॥ | ప్రతి పాఠశాల నుండి ఇద్దరు (2) విద్యార్థులకు ప్రవేశం. 'ఆదికవి' నన్నయ ఆంధ్ర మహాభారతం నుండి ఏదైనా ఒక వృత్తపద్యం చెప్పి భావం వివరించాలి. |
| శాస్త్రీయ నృత్యం (కూచిపూడి మరియు భరతనాట్యంలలో మాత్రమే) | ఉ.10.30 | సబ్ జూని॥ | 10 ని॥ | ప్రతి పాఠశాల తరపున ఒక్కొక్క విభాగం నుండి ఒక విద్యార్థికి ప్రవేశం. ఆర్కెస్ట్రా / సిడి / పెన్ డ్రైవ్ తెచ్చుకోవాలి. |
| | మ.01.30 | సీని॥ | | |
| తెలుగులోనే మాట్లాడుదాం | ఉ.10.30 | సీని॥ | 5 ని॥ | ప్రతి పాఠశాల తరపున ఒక్కొక్క విభాగం నుండి ఇద్దరు (2) విద్యార్థులకు ప్రవేశం. ఇచ్చిన అంశాన్ని గురించి ఇతర భాషా పదాలు వాడకుండా పూర్తిగా తెలుగులోనే మాట్లాడాలి. |
| వక్తృత్వం (తెలుగు) | ఉ.10.30 | జూని॥ | 5 ని॥ | ప్రతి పాఠశాల తరుపున ఒక్కొక్క విభాగం నుండి ఇద్దరు (2) విద్యార్థులకు ప్రవేశం. ఒక గంట ముందు అంశం ఇవ్వబడును. |








| | | | | |
|---|---|---|---|---|
| వక్తృత్వం (ఇంగ్లీషు) | ఉ.10.30<br>మ.12.30 | సబ్ జూని॥<br>జూని॥ | 5 ని॥ | ప్రతి పాఠశాల తరుపున ఒక్కొక్క విభాగం నుండి ఇద్దరు (2) విద్యార్థులకు ప్రవేశం.<br>ఒక గంట ముందు అంశం ఇవ్వబడును. |
| జానపద నృత్యం | ఉ.11.00 | జూని॥ | 5 ని॥ | ప్రతి పాఠశాల తరపున ఒక్కొక్క విభాగం నుండి ఒక విద్యార్థికి ప్రవేశం,<br>ఆర్కెస్ట్రా / సిడి / పెన్ డ్రైవ్ తెచ్చుకోవాలి. అశ్లీలం, అసభ్యం కాని పాటలు మాత్రమే ఎంచుకొనవలెను.<br>వైవిధ్యమైన పాటలు, కొత్త బాణీలకు ప్రాధాన్యత ఇవ్వబడును. సమయపాలన పాటించవలెను. |
| జనరల్ క్విజ్ | ఉ.11.00 | అందరికి | 60 ని॥ | ప్రతి పాఠశాల నుండి ఒక టీమ్‌కు ప్రవేశం. ఒక టీమ్‌కు ముగ్గురు (3)విద్యార్థులు. ప్రిలిమినరి<br>రౌండ్ రాత పరీక్ష ద్వారా నిర్వహించబడును. అర్హత పొందిన టీములకు క్వార్టర్ ఫైనల్స్,<br>సెమీ ఫైనల్స్, ఫైనల్స్ పోటీ మౌఖిక (ఓరల్) పద్ధతి ద్వారా పోటీ నిర్వహించబడును. |
| సినీ, లలిత, జానపద గీతాలు | ఉ.11.00 | జూని॥ | 5 ని॥ | ప్రతి పాఠశాల తరపున ఒక్కొక్క విభాగం నుండి ఇద్దరు (2) విద్యార్థులకు ప్రవేశం. అశ్లీలం,<br>అసభ్యం కాని పాటలు మాత్రమే ఎంచుకొనవలెను. ఆర్కెస్ట్రా ఉండరాదు.<br>ఫైనల్‌కు ఎంపికయిన విద్యార్థులు నిర్వాహకులు అందించిన ఆర్కెస్ట్రాను ఉపయోగించి ప్రదర్శన ఇవ్వవలెను. |
| కథావిశ్లేషణ | మ.12.30 | జూని॥<br>సీని॥ | 60 ని॥ | ప్రతి పాఠశాల తరపున ఒక్కొక్క విభాగం నుండి ఇద్దరు (2) విద్యార్థులకు ప్రవేశం. తెల్ల కాగితం, అట్ట,<br>కలము తెచ్చుకోవాలి. నిర్వాహకులు అందచేసిన కథను చదివి విశ్లేషణాత్మకంగా రాయాలి. |



| | | | | |
|---|---|---|---|---|
| శాస్త్రీయ సంగీతం (గాత్రం) | మ.12.30 | జూని॥ | 5 ని॥ | ప్రతి పాఠశాల నుండి ఇద్దరు (2)విద్యార్థులకు ప్రవేశం. సమయపాలన పాటించవలెను. |
| ఏకపాత్రాభినయం | మ.01.00 | జూని॥ | 5 ని॥ | ప్రతి పాఠశాల తరపున నుండి ఇద్దరు (2) విద్యార్థులకు ప్రవేశం, సాంఘిక, చారిత్రక, పౌరాణిక పాత్రలు ధరించవచ్చు. క్యాసెట్లు, సీడీలు అనుమతించబడవు. సమయపాలన పాటించవలెను. |
| కథ చెబుతా, వింటారా? | మ.01.30 | సబ్ జూని॥ | 5 ని॥ | ప్రతి పాఠశాల తరపున ఇద్దరు (2) విద్యార్థులకు ప్రవేశం. తాతయ్యలు, అమ్మమ్మలు, తల్లిదండ్రుల నుండి నేర్చుకున్న కథలు చెప్పాలి. |
| మూకాభినయం | మ.02.00 | జూని॥ | 5 ని॥ | ప్రతి పాఠశాల తరపున ఒక్కొక్క విభాగం నుండి ఇద్దరు (2) విద్యార్థులకు ప్రవేశం. సమయపాలన పాటించవలెను. సంభాషణలు ఉండరాదు. |
| | మ.03.30 | సీని॥ | | |
| లఘుచిత్ర విశ్లేషణ | మ.02.00 | జూని॥ | 60 ని॥ | ప్రతి పాఠశాల తరపున ఒక్కొక్క విభాగం నుండి ఇద్దరు (2) విద్యార్థులకు ప్రవేశం. తెల్ల కాగితం, అట్ట, కలము తెచ్చుకోవాలి. ప్రదర్శించిన లఘుచిత్రంపై వారి భావాలను విశ్లేషణాత్మకంగా రాయాలి. |
| | మ.03.30 | సీని॥ | | |
| సంప్రదాయ వేషధారణ | సా.04.00 | సబ్ జూని॥ | 2 ని॥ | ప్రతి పాఠశాల నుండి ఒక విద్యార్థికి ప్రవేశం, భారతదేశంలోని ఏదేని ప్రాంతానికి చెందిన సంప్రదాయ వస్త్రధారణను ప్రతిబింబించేలా ఉండాలి. |











## 13-11-2022 (ఆదివారం)

| పోటి | సమయం | విభాగం | పోటీకాలం | పాటించవలసిన నియమాలు |
|---|---|---|---|---|
| డిజిటల్ చిత్రలేఖనం | ఉ.09.30 | సబ్ జూని॥ | 60 ని॥ | ప్రతి పాఠశాల తరపున ఒక్కొక్క విభాగం నుండి ముగ్గురు (3) విద్యార్థులకు ప్రవేశం. ఎమ్.ఎస్. పెయింట్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి కంప్యూటరు చిత్రలేఖనం ద్వారా చిత్రం గీయాలి. |
| | ఉ.10.30 | జూని॥ | | |
| | మ.12.30 | సీని॥ | | |
| వాద్య సంగీతం (ఇన్‌స్ట్రుమెంటల్ మ్యూజిక్ రాగ ప్రధానం) | ఉ.09.00 | సబ్ జూని॥ | 5 ని॥ | ప్రతి పాఠశాల తరపున ఒక్కొక్క విభాగం నుండి ఇద్దరు (2) విద్యార్థులకు ప్రవేశం. రాగ ప్రధానంగా గల వీణ, వయలిన్, ఫ్లూట్, గిటార్ మొదలగునవి. ఇన్‌స్ట్రుమెంట్ తెచ్చుకోవాలి. |
| | ఉ.12.30 | జూని॥ | | |
| | మ.03.30 | సీని॥ | | |
| వాద్య సంగీతం (ఇన్‌స్ట్రుమెంటల్ మ్యూజిక్ తాళ ప్రధానం) | ఉ.09.30 | సబ్ జూని॥ | 5 ని॥ | ప్రతి పాఠశాల తరపున ఒక్కొక్క విభాగం నుండి ఇద్దరు (2)విద్యార్థులకు ప్రవేశం. తాళ ప్రధానంగా గల తబల, మృదంగం, డోలక్ మొదలగునవి. ఇన్‌స్ట్రుమెంట్ తెచ్చుకోవాలి. |
| | ఉ.12.30 | జూని॥ | | |
| | మ.03.30 | సీని॥ | | |
| కథా రచన | ఉ.09.00 | జూని॥ | 60 ని॥ | ప్రతి పాఠశాల తరపున ఒక్కొక్క విభాగం నుండి ఇద్దరు (2) విద్యార్థులకు ప్రవేశం. తెల్ల కాగితం, అట్ట, కలము తెచ్చుకోవాలి. ప్రకటించిన అంశంపై కథ రాయాలి. |
| | | సీని॥ | | |








| | | | | |
|---|---|---|---|---|
| శాస్త్రీయ నృత్యం (కూచిపూడి మరియు భరతనాట్యంలలో మాత్రమే) | ఉ.09.00 | జూని॥ | 10 ని॥ | ప్రతి పాఠశాల నుండి ఒక విద్యార్థికి ప్రవేశం. ఆర్కెస్ట్రా / సిడి / పెన్ డ్రైవ్ తెచ్చుకోవాలి. |
| వక్తృత్వం (తెలుగు) | ఉ.09.00 | సీని॥ | 5 ని॥ | ప్రతి పాఠశాల నుండి ఇద్దరు (2) విద్యార్థులకు ప్రవేశం. ఒక గంట ముందు అంశం ఇవ్వబడును. |
| వక్తృత్వం (ఇంగ్లీషు) | ఉ.09.30 | సీని॥ | 5 ని॥ | ప్రతి పాఠశాల నుండి ఇద్దరు (2) విద్యార్థులకు ప్రవేశం. ఒక గంట ముందు అంశం ఇవ్వబడును. |
| జానపద నృత్యం | ఉ.09.00 | సీని॥ | 5 ని॥ | ప్రతి పాఠశాల తరపున ఒక్కొక్క విభాగం నుండి ఒక విద్యార్థికి ప్రవేశం, ఆర్కెస్ట్రా / సిడి / పెన్ డ్రైవ్ తెచ్చుకోవాలి. అశ్లీలం, అసభ్యం కాని పాటలు మాత్రమే ఎంచుకొనవలెను. వైవిధ్యమైన పాటలు, కొత్త బాణీలకు ప్రాధాన్యత ఇవ్వబడును. సమయపాలన పాటించవలెను. |
| | మ.12.30 | సబ్ జూని॥ | | |
| నాటికలు | ఉ.09.00 | అందరికి | 20 ని॥ | ప్రతి పాఠశాల నుండి ఒక నాటికకు ప్రవేశం. పది (10)మందికి మించరాదు. మేకప్ సామాగ్రి తెచ్చుకోవాలి. సామాజిక ఇతివృత్తాలకు ప్రాధాన్యత ఇవ్వబడును.సమయపాలన పాటించవలెను. |
| సినీ, లలిత, జానపద గీతాలు | ఉ.10.00 | సీని॥ | 5 ని॥ | ప్రతి పాఠశాల నుండి ఇద్దరు (2) విద్యార్థులకు ప్రవేశం. అశ్లీలం, అసభ్యం కాని పాటలు మాత్రమే ఎంచుకొనవలెను. ఆర్కెస్ట్రా ఉండరాదు. ఫైనల్‌కు ఎంపికయిన విద్యార్థులు నిర్వాహకులు అందించిన ఆర్కెస్ట్రాను ఉపయోగించి ప్రదర్శన ఇవ్వవలెను. |










| | | | | |
|---|---|---|---|---|
| శాస్త్రీయ సంగీతం (గాత్రం) | ఉ.10.00 | సీని॥ | 5 ని॥ | ప్రతి పాఠశాల నుండి ఇద్దరు (2)విద్యార్థులకు ప్రవేశం. సమయపాలన పాటించవలెను. |
| ఏకపాత్రాభినయం | ఉ.10.00 | సీని॥ | 5 ని॥ | ప్రతి పాఠశాల తరపున నుండి ఇద్దరు (2) విద్యార్థులకు ప్రవేశం, సాంఘిక, చారిత్రక, పౌరాణిక పాత్రలు ధరించవచ్చు. క్యాసెట్లు, సీడీలు అనుమతించబడవు. సమయపాలన పాటించవలెను. |
| స్పెల్ బీ | ఉ.10.00 | సీని॥ | 30 ని॥ | ప్రతి పాఠశాల నుండి ఇద్దరు (2) విద్యార్థులకు ప్రవేశం. రాత మరియు మౌఖిక పరీక్షలు ఉంటాయి. ముందుగా అందచేసిన పదాలలో 50 శాతం మరియు ఇతర పదాలలో 50 శాతంతో కూడిన ప్రిలిమినరి పరీక్ష ఉంటుంది. ఫైనల్‌కు ఎంపికైన విద్యార్థులకు పూర్తిగా నూతన పదాలతో పోటీ నిర్వహించబడును. |
| తెలుగు పద్యం | ఉ.10.30 | సబ్ జూని॥ | 5 ని॥ | ప్రతి పాఠశాల నుండి ఇద్దరు (2) విద్యార్థులకు ప్రవేశం. ఏదేని ఒక శతక పద్యం చెప్పి భావం వివరించాలి. |
| తెలుగులోనే మాట్లాడుదాం | ఉ.10.30 | సబ్ జూని॥ | 5 ని॥ | ప్రతి పాఠశాల నుండి ఇద్దరు (2) విద్యార్థులకు ప్రవేశం. ఇచ్చిన అంశాన్ని గురించి ఇతర భాషా పదాలు వాడకుండా పూర్తిగా తెలుగులోనే మాట్లాడాలి. |
| కవితా రచన(తెలుగు) | ఉ.11.30 | జూని॥<br>సీని॥ | 30 ని॥ | ప్రతి పాఠశాల తరపున ఒక్కొక్క విభాగం నుండి ఇద్దరు (2) విద్యార్థులకు ప్రవేశం. తెల్ల కాగితం, అట్ట, కలము తెచ్చుకోవాలి. విడివిడిగా ప్రకటించిన అంశాలపై ఇరవై పంక్తులు మించకుండా కవిత రాయాలి. |
| లేఖా రచన | మ.02.30 | సబ్ జూని॥<br>జూని॥<br>సీని॥ | 30 ని॥ | ప్రతి పాఠశాల తరపున ఒక్కొక్క విభాగం నుండి ఇద్దరు (2) విద్యార్థులకు ప్రవేశం. ఇన్‌ల్యాండ్ లెటర్, అట్ట, కలము తెచ్చుకోవాలి. ప్రకటించిన అంశంపై ఉత్తరం రాయాలి. |

# 14-11-2022 (సోమవారం)

| పోటి | సమయం | విభాగం | పోటీకాలం | పాటించవలసిన నియమాలు |
|---|---|---|---|---|
| జానపద నృత్యం (బృంద ప్రదర్శన) | ఉ.09.00 | అందరికి | 10 ని॥ | ప్రతి పాఠశాల నుండి ఒక బృందానికి ప్రవేశం. బృంద సభ్యులు పది (10) మందికి మించరాదు. ఆర్కెస్ట్రా / సిడి / పెన్ డ్రైవ్ తెచ్చుకోవాలి. అశ్లీలం, అసభ్యం కాని పాటలు మాత్రమే ఎంచుకొనవలెను. |
| శాస్త్రీయ నృత్యం (బృంద ప్రదర్శన కూచిపూడి మరియు భరత నాట్యంలలో మాత్రమే) | ఉ.09.00 | అందరికి | 10 ని॥ | ప్రతి పాఠశాల నుండి ఒక బృందానికి ప్రవేశం. బృంద సభ్యులు పది (10) మందికి మించరాదు. ఆర్కెస్ట్రా / సిడి / పెన్ డ్రైవ్ తెచ్చుకోవాలి. |
| మట్టితో బొమ్మలు చేద్దాం | ఉ.10.00 | అందరికి | 60 ని॥ | ప్రతి పాఠశాల నుండి ఇద్దరు (2) విద్యార్థులకు ప్రవేశం. ఒండ్రుమట్టి, నీరు అందచేయబడును. నిర్వాహకులు ప్రకటించిన అంశాన్ని ప్రతిబింబించే విధంగా మట్టితో బొమ్మలు చేయాలి. |
| తెలుగులోనే మాట్లాడుదాం | ఉ.10.00 | జూని॥ | 5 ని॥ | ప్రతి పాఠశాల నుండి ఇద్దరు (2) విద్యార్థులకు ప్రవేశం. ఇచ్చిన అంశాన్ని గురించి ఇతర భాషా పదాలు వాడకుండా పూర్తిగా తెలుగులోనే మాట్లాడాలి. |
| తెలుగు పద్యం | ఉ.10.00 | సీని॥ | 5 ని॥ | ప్రతి పాఠశాల నుండి ఇద్దరు (2) విద్యార్థులకు ప్రవేశం. 'ఆదికవి' నన్నయ ఆంధ్ర మహాభారతం నుండి ఏదైనా ఒక వృత్తపద్యం చెప్పి భావం వివరించాలి. |
| విచిత్ర వేషధారణ (సెట్టింగ్స్ లేకుండా) | ఉ.10.30 | అందరికి | 2 ని॥ | ప్రతి పాఠశాల నుండి ఒక విద్యార్థికి ప్రవేశం. అసభ్యం మరియు అశ్లీలంగా లేని వేషధారణ చేయవలెను. |
| విచిత్ర వేషధారణ (సెట్టింగ్స్ ఉపయోగించి) | మ.12.30 | అందరికి | 5 ని॥ | ప్రతి పాఠశాల నుండి ఒక విద్యార్థికి ప్రవేశం. అసభ్యం మరియు అశ్లీలంగా లేని వేషధారణ చేయవలెను. సెట్టింగ్స్‌కు కావలసిన సామాగ్రిని తెచ్చుకొనవలెను. |
| సంస్కృత శ్లోకం | మ.12.30 | సబ్ జూని॥ | 5 ని॥ | ప్రతి పాఠశాల తరపున ఇద్దరు (2) విద్యార్థులకు ప్రవేశం. ఏదేని ఒక సంస్కృత శ్లోకం చెప్పి భావం తెలుగులో లేదా సంస్కృతంలో వివరించాలి. |

VVIT బాలోత్సవ్ - 2022 ఉత్సవాల ముగింపు 14-11-2022 (సోమవారం) మ॥ 3 గంటలకు


బాలోత్సవ్
భలే.. భలే..
సిరిమువ్వల శ్రావ్య నాదం
A global cultural fest at Guntur
బాలల్లో సృజనకు పదును
వీవీఐటీలో బాలోత్సవ్ 2019 పుస్తకావిష్కరణ
28 నుంచి 30 వరకు కార్యక్రమాలు
రంగుల హరివిల్లు
కన్నుల పండువగా బాలోత్సవ్
ఈనాడు
మనభాష మధురం... ఆస్వాదించాలి నేటితరం
హోరెత్తించారు
ఆద్యంతం అలరించేలా..
రంగుల హరివిల్లు
ఉల్లాసంగా.. ఉత్సాహంగా
బాలోత్సాహం
మురిపించారు
పండగొచ్చింది
వావ్.. బాలోత్సవ్
నువ్వు రాజు... నేను దేవుడు
ఘనంగా బాలోత్సవం ప్రారంభం
Fri, 29 November 2019

❖ పోటీలకు ప్రవేశ రుసుము లేదు. ❖ ఇతర జిల్లాలు - రాష్ట్రాల నుండి వచ్చువారికి ఉచిత వసతి మరియు భోజన సౌకర్యం కలదు.

**అర్హత విభాగము :** • సబ్ జూనియర్స్ - నర్సరీ నుండి 4వ తరగతి వరకు
• జూనియర్స్ - 5వ తరగతి నుండి 7వ తరగతి వరకు • సీనియర్స్ - 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు

## నియమ నిబంధనలు :

| | |
|---|---|
| 1. | ప్రపంచంలో ఏదేశంలో నివసిస్తున్న తెలుగు విద్యార్థులు బాలోత్సవ్ - 2022 పోటీలలో పాల్గొనుటకు అర్హులు. |
| 2. | ప్రతి విద్యార్థి తాము చదువుచున్న పాఠశాల నుండి గుర్తింపు కార్డు తెచ్చుకోవాలి. స్కూల్ యూనిఫారంలో పోటీలలో పాల్గొనరాదు. |
| 3. | పోటీలలో పాల్గొను వారు న్యాయనిర్ణేతలకు తమ పేరు, పాఠశాల పేరు చెప్పరాదు. |
| 4. | వ్యక్తిగత అంశాల పోటీలకు ప్రత్యేకంగా "కోడ్ నెంబర్లు" ఇవ్వబడును. |
| 5. | పోటీదారులు తాము పాల్గొనే అంశాలను ధ్రువీకరిస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయుల నుండి అనుమతి పొందిన పత్రం జతపరచాలి. |
| 6. | పోటీలకు కేటాయించిన కాలపరిమితిలోనే అంశాలను పూర్తిచేయాలి. అదనపు సమయం తీసుకున్నచో అనర్హతగా భావించబడుతుంది. |
| 7. | ఒక విద్యార్థి ఒకే సమయంలో రెండు మూడు పోటీలలో పాల్గొనరాదు. |
| 8. | జానపద నృత్యాలు ప్రదర్శించేవారు వైవిధ్యభరితమైనవి, అశ్లీలత లేనివాటిని మాత్రమే ఎంపిక చేసుకోవాలి. అశ్లీల నృత్యప్రదర్శనలను నిషేధించే అధికారం న్యాయనిర్ణేతలకు ఉంది. |
| 9. | వ్యక్తిగత అంశాల పోటీలకు ప్రత్యేకంగా "కోడ్ నెంబర్లు" 12-11-2022 ఉదయం గం॥ 8.30 ని॥ నుండి ఆయా ప్రత్యేక కౌంటర్లలో యివ్వబడతాయి. |
| 10. | విజేతల ఎంపికలో న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయం. ఎటువంటి వాదోపవాదములకు తావులేదు. ఏ రోజు పోటీల విజేతల వివరాలు ఆరోజే ప్రకటించబడును. |
| 11. | కార్యక్రమము సజావుగా జరుగుటకు అప్పటికప్పుడు కొత్త నియమనిబంధనలను ఏర్పరిచే అధికారం న్యాయనిర్ణేతలకు కలదు. వాటిని పోటీదారులు అంగీకరించవలెను. సమయానుకూలంగా కార్యక్రమాలలో మార్పులు, చేర్పులు చేయుటకు మరియు రద్దు చేయుటకు నిర్వాహకులకు అధికారం కలదు. |
| 12. | రిజిస్ట్రేషన్ కొరకు www.balotsav.in/registration వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకున్న ఎంట్రీ ఫారాలను పూర్తిచేసి పోస్టు ద్వారా పంపవచ్చు లేదా అదే వెబ్‌సైట్‌లో గూగుల్ ఫారం పూర్తిచేసి సబ్‌మిట్ (submit) మీట నొక్కటం ద్వారా అప్‌లోడ్ చేయవచ్చు. |
| 13. | పూర్తి చేసిన తమ విద్యార్థుల ఎంట్రీఫారంలను పాఠశాలల యాజమాన్యాలు 05-11-2022 లోపు చేరేలా మాకు పంపాలి. |
| 14. | స్పాట్ ఎంట్రీలు అనుమతించబడవు. |

VASIREDDY VENKATADRI INSTITUTE OF TECHNOLOGY

ఎంట్రీలను పంపవలసిన చిరునామా :
**కన్వీనర్, VVIT బాలోత్సవ్ - 2022, వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి,**
నంబూరు గ్రామం, పెదకాకాని మండలం, గుంటూరు జిల్లా-522 508.
వివరాలకు : ✆ : 73862 25336, www.balotsav.in email : vvitbalotsav@gmail.com